క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఉత్సవ ఏర్పాట్లు పూర్తి

పెబ్బేరు: మండలంలోని పాతపల్లి శివారులో గల చింతలకుంట అంజనేయస్వామి ఆలయంలో ఆదివారం జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శనివారం కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, మొక్కులు తీర్చుకోవడానికి క్యూ లైన్‌కు భారీకేడ్లు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంప్రదాయాలు పాటించాలి



మదనాపురం: మండలంలోని ద్వారకానగర్, కొన్నూరు పెద్దతండాలో శనివారం ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధసేవా సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జ్ఞానభావంతో సంక్రాంతి జరుపుకోవాలని సూచించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రాసిన ఆధ్యాత్మిక 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బాలకృష్ణ, తిరుమలేశ్, శేఖర్‌రెడ్డి, మాసన్న, సింహా, మన్నెం, శాంత, సుజాత, అనిత, లక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాల పంపిణీ



వనపర్తి: జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి నివాసం వద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారెడ్డి ముఖచిత్రం ముద్రించిన గాలిపటాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కౌన్సిలర్ బ్రహ్మం, ఎంపీటీసీ ఎల్లస్వామి, నాయకులు దివాకర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో గుడిసెల ఎదుట ముగ్గులు



అమరచింత: పట్టణంలోని దుంపాయికుంటలో కొనసాగుతున్న గుడిసెల పోరు వద్ద మహిళలు సంక్రాంతిని పురస్కరించుకొని గుడిసెల ఎదుట రంగుల ముగ్గులను వేశారు. ఈమేరకు ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మ మాట్లాడుతూ 125 రోజులుగా నిరుపేదలు ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకొని అక్కడే నివాసం ఉంటూ నిరసన కార్యక్రమాలు తెలుపుతున్నా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మహిళలు గుడిసెల వద్దనే సంక్రాంతిని జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆకాశవేణి, పద్మ, రేణుక పాల్గొన్నారు.

రైతు సమస్యలపై రాజీలేని పోరాటం

అమరచింత: మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో శనివారం ఏఐకేఎస్ నూతన క్యాలెండర్‌ను చైర్‌పర్సన్ మంగమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతు సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ వారి హక్కుల కోసం పోరాడుతున్న సంఘం ఏఐకేఎస్ అని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఏ రాజు, రమేష్ ముదిరాజ్, నాగభూషణంగౌడ్, రవి, వెంకటేష్, అజయ్, రాఘవేంద్ర ,రఘు ఉన్నారు.



ఆత్మకూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



అమరచింత శివాజీనగర్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



అమరచింతలోని జగన్‌వాడలో..

సంక్రాంతి సంబురమొచ్చే..

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం భోగి పండుగను పురస్కరించుకొని యువత భోగి మంటలు వేసి, కుటుంబ సభ్యులతో కలిసి వాటి చుట్టూ నృత్యాలు చేశారు. అనంతరం మహిళలు, యువతులు ఇళ్ల ఎదుట వేసిన రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో గ్రామాల్లో కొత్త కాంతులు కనిపించాయి. ఇళ్ల ముంగిట గంగిరెద్దుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ ఉల్లాసంగా గడిపారు. ఆదే విధంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లో చిన్నారులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగులతో సుందరంగా అలంకరించిన ముగ్గులకు బహుమతులను ప్రదానం చేశారు. – సాక్షి, నెట్‌వర్క్



ఆత్మకూర్‌లో భోగి మంటలు వేస్తున్న చైర్‌పర్సన్ గాయత్రి



దుప్పల్లిలో రొట్టెలు చేస్తున్న మహిళ



పాన్‌గల్‌లో..



కిష్టంపల్లిలో..



పెబ్బేరులో..

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

పాన్‌గల్: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాన్‌గల్ ప్రీమియర్ లీగ్ (పీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలతో క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కలుగుతుందన్నారు. పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. పోటీల్లో గెలుపొందే జట్లకు ప్రథమ బహుమతి రూ.10 వేలు రాముయాదవ్, ద్వితీయ బహుమతి రూ.5 వేలను దాబా వేణుయాదవ్ అందజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, రాధాకృష్ణ, నవీన్‌రెడ్డి, మహేష్‌యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మల్లాయిపల్లిలో..

మండలంలోని మల్లాయిపల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకుల సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా కబడ్డీ పోటీలను సర్పంచ్ జయకళ శనివారం ప్రారంభించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం అభినందించదగిన విషయం అన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు కిరణ్‌కుమార్, రామస్వామి, కొండల్, గ్రామ యువత, నిర్వాహకులు పాల్గొన్నారు.



ఘనంగా అయ్యప్ప పడి పూజ



పూజలు చేస్తున్న భక్తులు

వనపర్తి క్రైం: మకర సంక్రాంతి జ్యోతి దర్శనం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ ఉదయం సుప్రభాత సేవ, గణపతి హోమం జరిపించారు. అనంతరం మూలవిరాట్‌కు అష్టాభిషేకాలు, సహస్రనామార్చన, పల్లకీ సేవ, మంగళ హారతి పూజా కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నప్రసాదం అందజేశారు. మకరజ్యోతి సందర్భంగా సాయంకాలం ఏకశిలా దివ్య పదునెట్టాంబడి, పడి పూజ కార్యక్రమం, భజన చేశారు. ఈ సందర్భంగా భక్తులు టీవీలో శబరిమలలోని మరకజ్యోతి దర్శనం చూపించారు.

ఘనంగా ఇరుముడి పూజలు



ఇరుముడి పూజలో పాల్గొన్న మాలధారులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బెస్తగేరి శ్రీఅంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం అంజనేయస్వామి మాలధారులు ఇరుముడి కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. 45 రోజుల పాటు స్వామివారి నిష్ఠతో పూజలు చేసిన 80 మంది మాలధారులు ఆలయం వద్ద ఇరుముడి కట్టుకుని ఖిల్లా గట్టుపై ఉన్న అంజనేయస్వామి ఆలయానికి భక్తిగీతాలు ఆలపిస్తూ వెళ్లారు. అక్కడికి వచ్చిన భక్తులకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం సమయంలో మాలధారులు ఇరుముడితో అంజనేయస్వామి ఆలయం నుంచి ఊరేగింపు చేశారు.

తాడిపర్తిలో గోడ పంచాయితీ



వివాదాస్పదం అయిన గోడ

గోపాల్‌పేట: మండలంలోని తాడపర్తిలో గోడ పంచాయితీ వివాదాస్పదమైంది. తమ స్థలంలోనే గోడ కట్టుకున్నామని ఒకరు.. తాము ఏళ్లుగా నడుస్తున్న బాటలో రాత్రికి రాత్రి గోడ కట్టారని మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. దీంతో గొడవ తారస్థాయికి చేరుకుంది. వివరాల్లోకి వెళితే తాడిపర్తికి చెందిన వరలక్ష్మి కొన్నేళ్ల క్రితం స్థలం కొని ఇల్లు కట్టుకుంది. తన ఇంటి పక్క నుంచి మెయిన్ రోడ్డుకు నడిచేవారు. ఉన్నట్లుండి గురువారం రాత్రి గేటుకు అడ్డంగా గోడ కట్టడంతో తాము బయటకు వెళ్లకుండా అయిందని, తన ప్లాటు నుంచి రోడ్డు మీదకు వెళ్లడానికి దారి లేదని ముందే చెబితే అసలు ఆ స్థలం కొనే వాళ్లం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా గోడ కట్టిన స్థలం తమదేనని, దానికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నందుకే ఉన్నతాధికారుల అనుమతితోనే గోడ ఏర్పాటు కట్టామని క్రాంతి తెలిపారు. స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించినందున తాము గోడ ఏర్పాటు చేశామని ఈ విషయంపై ఇప్పటికే తమ కుటుంబ సభ్యుల ద్వారా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఆయన పేర్కొన్నారు.

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి



వనపర్తిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న రమేష్ గౌడ్

వనపర్తి క్రైం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ రమేష్ గౌడ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి చదరంగం ముగింపు పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్స్, జూనియర్స్ విభాగంలో గెలుపొందిన వారికి వెండి మెడల్స్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి చదువుతో పాటు, క్రీడలకు ప్రసిద్ధి అని.. ఇక్కడి క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించారని గుర్తుచేశారు.

గెలుపొందిన విద్యార్థులు వీరే..

సీనియర్స్ విభాగంలో ఆదిత్యరెడ్డి మొదటి బహుమతి, వేణుగోపాల్ ద్వితీయ బహుమతి, నాగరాజు తృతీయ బహుమతి సాధించారు. జూనియర్స్ విభాగంలో మొదటి స్థానంలో చేతన్ సాగర్, ద్వితీయ స్థానంలో సంతోష్, తృతీయ స్థానంలో షాపూరి నిలిచారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బసవప్రభు, కార్యదర్శి యాదగిరి, మేఘారెడ్డి, కృష్ణయ్య, రంగస్వామి, నరసింహ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల: సంగినేనిపల్లిలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను టస్టు చైర్మన్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేశ్ ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము స్థాపించిన ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్టు ద్వారా గతంలో మహిళలకు కుట్టుమిషన్ కేంద్రాలను ఏర్పాటు చేయించామన్నారు. క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.6 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచ జట్టుకు రూ.3వేల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలీ, ధనుంజయ, రాముడు, మోహన్, లక్ష్మయ్య, రాంచంద్రయ్య, కుర్మయ్య, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): మండలంలోని జానంపేటలో జేకేఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివుడుయాదవ్, అబ్దుల్‌ఖయ్యూం, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న సర్పంచ్ జయరాములు

పాన్‌గల్: మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన గొల్ల బాలకిష్టమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.31 వేల చెక్కును శనివారం సర్పంచ్ జయరాములుసాగర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధితో పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్నారన్నారు. ఈ సహాయం బాధిత కుటుంబాలకు వరంలాంటిది అన్నారు. చెక్కును మంజూరు చేయించిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యసాగర్, గోవర్ధన్‌సాగర్, ఆశన్న, రాజేందర్‌గౌడ్, శ్రీను, ఈర్ల కృష్ణయ్య, కుర్మయ్య, బాలకిష్టి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్: మండలంలోని కొత్తపేటకు చెందిన లక్ష్మీదేవమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, రాముయాదవ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో వీరసాగర్, రామస్వామి, కృష్ణయ్య, రాములు, రాధాకృష్ణ, మహేష్ ఉన్నారు.

మదనాపురం: నెలివిడికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కురుమతి రాములు(45) శనివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. రాములు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, సర్పంచ్ కోట్ల రాములమ్మ, తిరుపతయ్య, ఎంపీటీసీ కురుమయ్య తదిరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



వీపనగండ్ల: నిధులు కేటాయించినా మండలంలో పనులు ప్రారంభం అవ్వలేదని, వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారికి దళితబంధు, డబల్‌బెడ్ రూంలు, భూసమస్యలు పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. సింగోటం, గోపల్‌దిన్నె కెనాల్ భూనిర్వాసితులకు నేటికీ పరిహారం చెల్లించలేదని వాపోయారు. మండల కేంద్రం నుంచి కొత్తకోటకు తరలివెళ్లిన గురుకుల పాఠశాలను తిరిగి రప్పించాలని, గోవర్ధనగిరి, వల్లభాపురం, బొల్లారం, ఎండబెట్ల బీటీ రోడ్లను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. కార్యక్రమంలో తూంకుంట భాస్కర్‌రెడ్డి, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, కృష్ణయ్య, మహబూబ్‌పాష, సర్పంచ్ మౌలాలీ, సీహెచ్ వెంకటయ్య, రాంచంద్రయ్య గౌడ్, ఆశన్న, ఈశ్వర్, బాలరాజు, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి క్రైం: నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జీ షేక్‌జహంగీర్ కాలనీవాసులకు ఇంటింటి తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వినోద్, యూత్ అధ్యక్షుడు రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపురంలో బూత్‌కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ గుడెం ఎల్లస్వామి హాజరై బూత్‌కమిటీ అధ్యక్షుడిగా రంజిత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రామును ఎన్నుకున్నారు.